క్లుప్తంగా

నేడు జాబ్‌మేళా

బద్వేలు అర్బన్ : మైథిలి లైఫ్ సైన్సెస్ (కెమికల్ కంపెనీ) ఆధ్వర్యంలో సోమవారం రాచపూడి నాగభూషణం డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ ఆర్.వి.సాయికృష్ణ, ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటల నుంచి నిర్వహించే ఈ జాబ్‌మేళాకు డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన విద్యార్థులు హాజరు కావచ్చని, కెమిస్ట్రీలో డిగ్రీ ఉత్తీర్ణత ఉన్న విద్యార్థులకు ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 25 ఉద్యోగాలకు గాను జరిగే ఈ జాబ్‌మేళాలో ఉద్యోగం పొందిన వారికి సంవత్సరానికి రూ.1.8 లక్షల ప్యాకేజీతో పాటు భోజన సదుపాయం ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు. వివరాలకు 9440740477, 9703244614 నంబర్లను సంప్రదించాలని కోరారు.

వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు


ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక పాత మార్కెట్‌లో ఉన్న లలితాదేవి రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం 7వ రోజు ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ముందుగా రతనాల వేంకటేశ్వరస్వామి, లలితాదేవి మూల విరాట్‌లకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. గోదాదేవి, రంగనాథ స్వామి ఉత్సవ మూర్తులకుపూజలు నిర్వహించి వేకువజామున తిరుప్పావై కీర్తనలు ఆలపించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు


ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక గోకుల్ నగర్‌లోని ఎస్‌పీజీ-2 చర్చిలో ఆదివారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫాదర్ రెవరెండ్ కోలాటి రాజు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను, క్రీస్తు గొప్పతనాన్ని, ఆయన మహిమలను వివరించారు. క్రీస్తు కీర్తనలను ఆలపించారు. కొవ్వొత్తులను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అందరికి విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చర్చి సంఘ పెద్దలు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బావిలో పడ్డ నక్కలు

-రక్షించిన అటవీ అధికారులు


నక్కను బావిలో నుంచి బయటకు తీసిన అటవీ శాఖ సిబ్బంది

చాపాడు: మండల పరిధిలోని ఎన్.ఓబాయపల్లె గ్రామ పంట పొలాల్లో ఆదివారం ఉదయం రెండు నక్కలు బావిలో పడ్డాయి. నక్కలు బావిలో పడటాన్ని గుర్తించిన గ్రామస్తులు పోలీసులు సమాచారం ఇచ్చారు. ఈ ఘటన పరిశీలించిన పోలీసులు ప్రొద్దుటూరు అటవీ శాఖ సిబ్బందికి సమాచారమిచ్చారు. సంఘటనా స్థలంలోకి చేరుకున్న అటవీ అధికారులు బావిలో పడిన రెండు నక్కలను కాపాడి పెన్నానది సమీపంలోని అటవీ ప్రాంతంలోకి వదిలారు.

నివాళి


రాజశేఖర్‌రెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

బద్వేలు అర్బన్ : పట్టణంలోని వల్లెరవారిపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు గుర్రంపాటి రమణారెడ్డి సోదరుడు రాజశేఖర్‌రెడ్డి శనివారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఆదివారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మాజీ కుడా చైర్మన్ గురుమోహన్, బి.కోడూరు మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, వివేకరెడ్డి,బిజ్జంరమణ, తిరుపాల్‌రెడ్డిపాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

బద్వేలు అర్బన్ : పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఫాతిమా చర్చి, పునీత అంతోనివారి చర్చిల విచారణలలోని 310 మంది వృద్ధులకు క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని దుస్తులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గీత, తోమాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వారి ప్రతినిధి ఎల్.ప్రసాద్‌రెడ్డి ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు.

ఇవ్వడమే.. క్రిస్మస్ పరమార్థం

- మొదలైన పండుగ సందడి
- ప్రార్థనాలయాలు ముస్తాబు
- జోరుగా సామగ్రి విక్రయాలు


క్రిస్మస్ పండుగ సందర్భంగా ముస్తాబైన కలసపాడు పరిశుద్ధ పరిపేతురు పరిపాలు చర్చి

బద్వేలు అర్బన్ : డిసెంబర్ నెల రాగానే అంతటా క్రిస్మస్ సందడి ప్రారంభమవుతుంది. అందరి ముంగిళ్లల్లోనూ క్రిస్మస్ ట్రీలు ప్రత్యక్షమవుతాయి. అందరి ఇళ్లకు రంగురంగుల నక్షత్రాలు వేలాడుతుంటాయి. కేకుల ఘుమఘుమలు ముక్కపుటాలను అదరగొడుతుంటాయి. క్రిస్మస్ అంటే కేవలం అలంకరణలు, రుచికరమైన వంటకాలు, అందమైన దుస్తులు, ఇచ్చిపుచ్చుకునే కానుకలు మాత్రమే కాదు. నిరాశ్రయులు, నిరుపేదలకు అండగా, ఆసరాగా నిలవాలన్న సందేశాన్ని క్రీస్తు రూపంలో ఇచ్చిన మహా పర్వదినమిది. పండుగ సందర్భంగా మనకోసం మనం ఎంత ఖర్చు చేశామన్నది కాకుండా పేదల కోసం కొంతైనా చేస్తున్నామా లేదా అన్నది క్రిస్మస్ అసలు పరమార్థం.

జోరుగా ఏర్పాట్లు

నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో క్రిస్మస్ సందడి మొదలైంది. క్రైస్తవులకు ముఖ్యమైన పండుగ అయిన క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించేందుకు క్రైస్తవ సోదరులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇదే సమయంలో క్రిస్మస్ పర్వదినాన ప్రార్థనల కోసం ఆయా చర్చిలను ముస్తాబు చేస్తున్నారు. అలాగే ఇళ్లలో ఏర్పాటు చేసుకునేందుకు క్రిస్మస్ ట్రీలు, క్రిస్మస్ స్టార్‌లు వంటి క్రిస్మస్ సామాగ్రి విక్రయాలు జోరందుకున్నాయి.

చర్చిల్లో క్రిస్మస్ శోభ

ఈ నెల 25న క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని అన్ని క్రైస్తవ ప్రార్థనా మందిరాలు సుందరంగా ముస్తాబవుతున్నాయి. పట్టణంలోని ఆర్సీఎం చర్చి, సీఎస్ఐ చర్చి, పునీత అంతోనివారి దేవాలయం, బెతెస్థ, హోసన్నా, మార్తోమా, బ్లెస్సింగ్‌చర్చి, గాడ్‌మినిస్ట్రీస్‌చర్చిలతో పాటు పోరుమామిళ్లలోని ఆర్సీఎం, సీఎస్ఐ, కరిమేలు ప్రార్థనాలయం, పెంతికోస్తు ప్రార్థనా మందిరం, కలసపాడులోని పురాతన పరిశుద్ధ పరిపాలు పరిపేతురు చర్చిలను కూడా సుందరంగా అలంకరించారు. ఆయా మందిరాల ముందు భారీ క్రిస్మస్ స్టార్లను ఏర్పాటు చేసి చర్చిలను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. నియోజకవర్గంలోఅన్ని చర్చిల్లో క్రిస్మస్ శోభ సంతరించుకుంది.

ఆన్‌లైన్‌లో విక్రయాలు

క్రైస్తవుల ముఖ్యమైన పండుగ అయిన క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించుకునేందుకు క్రైస్తవులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా క్రీస్తుజననానికి నిదర్శనమైన క్రిస్మస్ స్టార్‌లతో పాటు క్రిస్మస్ ట్రీలు, క్రిస్మస్ తాత బొమ్మలు, వెల్‌కమ్ బోర్డులు, విద్యుత్ తోరణాలు, శాంతాక్లాజ్ మాస్కులు వంటి క్రిస్మస్ సామాగ్రిలు దుకాణాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉంచడంతో క్రైస్తవులు భారీగా కొనుగోలు చేస్తుండటంతో సందడి వాతావరణం కనిపిస్తుంది. క్రిస్మస్ స్టార్‌లు సైజును బట్టి రూ.100 నుంచి రూ.750ల వరకు ధర పలుకుతున్నాయి. అంతేకాకుండా క్రిస్మస్ సామగ్రి ఆన్‌లైన్ షాపింగ్‌లో కూడా అందుబాటులో ఉండటంతో కొంత మంది క్రైస్తవులు ఆన్‌లైన్ బుకింగ్‌కే మొగ్గు చూపుతున్నారు.


దుకాణాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన క్రిస్మస్ స్టార్‌లు, ఇతర సామగ్రి

శివచంద్రారెడ్డి అవినీతికి అంతే లేదు

- చేతనైతే మాపై చేసిన ఆరోపణలను నిరూపించండి
- మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి సవాల్


మాట్లాడుతున్న పాతకోట బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు : కొత్తపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అవినీతికి అంతే లేకుండా పోయిందని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆరోపించారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం బంగారు మునిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్లాన్ అప్రూవల్, ట్యాప్ కనెక్షన్లు, కాంప్లెక్స్ నిర్మాణాల అనుమతికి విచ్చల విడిగా డబ్బు వసూలు చేస్తున్నారని అన్నారు. వందల ఎకరాల భూమి ఆక్రమించినట్లు గత ఎన్నికల్లో తమపై దుష్ప్రచారం చేసి టీడీపీ నేతలు లబ్ధి పొందారన్నారు. సర్పంచ్‌తో పాటు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కూడా తమపై విచారణ చేయించుకోవచ్చని సవాల్ విసిరారు. స్వయంగా ఎమ్మెల్యే, సీఎం చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేయడంతో మున్సిపాలిటీలో జరిగిన 1,155 అభివృద్ధి పనులపై విచారణ జరిగిందన్నారు. విచారణలో బయట పడేది చేపలో.. తిమింగలాలో త్వరలో తెలుస్తుందన్నారు. మున్సిపల్ కంపోస్టు యార్డుకు శేట్ గురించిరెడ్డి హయాంలో రూ.70లక్షలతో రోడ్డు వేశారని, మరో రూ.70లక్షలతో రోడ్డు వేశామన్నారు. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి సైతం ప్రస్తుతం అదే రోడ్డును పశు వైద్య కళాశాల వరకు మంజూరు చేయించారన్నారు. దీనిని బట్టి తాము ఎమ్మెల్యేకు కూడా డబ్బులు ఇచ్చినట్లేనా అని ప్రశ్నించారు. రూ.1500 కోట్ల విలువల 400 ఎకరాల భూమిని ఆక్రమించామని గత నాలుగేళ్లుగా ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. 400 ఎకరాలు పోయి ఇప్పుడు 22 సెంట్లు మాత్రమే ఆక్రమించారని ఎందుకు తగ్గారని నిలదీశారు. చేతనైతే ఈ 22 సెంట్లు స్థలాన్ని తాము ఆక్రమించినట్లు నిరూపించాలని పేర్కొన్నారు.

రూ.10 అన్నదానానికి చందాలు వసూలు

కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆయిల్ మిల్లులో గతంలో రూ.10 భోజనం పెట్టి రూ.లక్షలు విరాళాలు వసూలు చేశారని బంగారు మునిరెడ్డి ఆరోపించారు. ఉప్పు, పప్పు, బియ్యం, చక్కెర, నూనె ఇలా వస్తువులను వ్యాపారుల నుంచి, విరాళాలను ప్రముఖుల నుంచి వసూలు చేశారన్నారు. సర్పంచ్ ట్యాప్ కనెక్షన్‌కు రూ.10లక్షలు వసూలు చేసిన విషయాన్ని వసూలు చేశారని, తాను నిరూపించడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. గోపవరం గ్రామ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు ఓబయ్య యాదవ్ మాట్లాడుతూ శివచంద్రారెడ్డి సర్పంచ్ కాకముందే అప్పటి ఎమ్మెల్యే రాచమల్లు తనకు పనులు మంజూరు చేయించారన్నారు. రూపాయి కూడా ఆయన డబ్బు అడగలేదని తెలిపారు. 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు మంచాల మదన్ కుమార్ పాల్గొన్నారు.

‘వైస్ చైర్మన్ ఆరోపణల్లో నిజం లేదు’

ప్రొద్దుటూరు : మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి తనపై చేసిన ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని కొత్తపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కొళాయి కనెక్షన్‌కు తాను రూ.10లక్షలు తీసుకున్నట్లు ఆధారాలుంటే నిరూపించాలని పేర్కొన్నారు. డబ్బు సంచులు ఇస్తే రోడ్లు వేస్తున్నానని చెప్పడం వాస్తవం కాదన్నారు. ఎవరూ తనకు డబ్బు ఎవరూ ఇవ్వలేదని, ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి వాటా ఇస్తున్నానని చెప్పడం సరికాదన్నారు. ప్రజల సౌకర్యం కోసం కేవీఆర్ కాలనీలో రోడ్లు వేశామని తెలిపారు. తాను సర్పంచ్‌గా వచ్చాక ఎంతో మందికి ప్లాన్ అప్రూవల్ చేయించానని, కొళాయి కనెక్షన్లు ఇప్పించానని, రోడ్లు వేశానని ఆయన వివరించారు.

105 మందికి కృత్రిమ అవయవాలు పంపిణీ


దివ్యాంగుడికి జైపూర్ కాలు అమరుస్తున్న టెక్నీషియన్

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక వెంకటేశ్వర్లపేట సరస్వతీ విద్యామందిరంలో ఆదివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జైపూర్ కృత్రిమ కాలు, చేయి అమరిక శిబిరం నిర్వహించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 105 మందికి కృత్రిమ అవయవాలను అందజేశారు. సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలో నాలుగు సార్లు కృత్రిమ అవయవాల అమరిక శిబిరాలను నిర్వహించారు. ఇప్పటి వరకు 415 మందికి కృత్రిమ అవయవాలను అందించినట్లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు తెలిపారు. శిబిరంలో పాల్గొన్న వారందరికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించారు. అలాగే ఇద్దరు పేద విద్యార్థినులకు రూ.25 వేలు ఉపకార వేతనాలు, ఒక విద్యార్థినికి రూ.30వేల ల్యాప్‌టాప్‌ను, ఒకరికి మందుల కోసం రూ.6వేలు అందించారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కళావతి, అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, గౌరవ డైరెక్టర్ సన్నుతి శ్రీనివాసులు, డైరెక్టర్ శ్రీధర్, విద్యాకమిటీ చైర్మన్ చిట్టెం రమేష్, నరసింహులు, సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం, రాజ్యలక్ష్మి, సువర్ణ, ఎల్‌ఐసీ రమేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో 1988-89 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. పాఠశాలలో 1988-89లో పదో తరగతి చదివిన విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. 35 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను, ఆ సమయంలో తాము చేసిన అల్లరిని స్నేహితులతో పంచుకున్నారు. ఇతర రాష్ట్రాల్లో సెటిల్ అయిన పూర్వ విద్యార్థులందరూ ఈ వేడుకల్లో పాల్గొని ఆనందంగా గడిపారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన 20 మంది గురువులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు కట్టా రాంప్రసాద్, వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, వెంకట్, శ్రీను, గౌస్ పీర్, గంగరాజు, సుబ్రహ్మణ్యం, మోహన్‌రెడ్డి, మహ్మద్ గౌస్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి


వైద్య శిబిరంలో డాక్టర్‌లు నజ్మాబీజాన్, మహమ్మద్ ఇర్షాన్

ప్రొద్దుటూరు కల్చరల్ : ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సన్‌షైన్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎస్.నజ్మాబీజాన్, డాక్టర్ కె.మహమ్మద్ ఇర్షాన్ పేర్కొన్నారు. స్థానిక మౌలానా ఆజాద్‌వీధి-2లోని సన్‌షైన్ హాస్పిటల్‌లో ఆదివారం ఎస్.దస్తగిరి సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 165 మంది రోగులను పరీక్షించి వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. విశ్రాంత జడ్జి ఎస్.ఇస్మాయిల్, బ్యాంకు మేనేజరు ఎస్.ఖాజా మైనోద్దీన్, ఎస్‌బీ మెమోరియల్ హైస్కూల్ కరస్పాండెంట్ అహ్మద్‌హుస్సేన్, ఎస్‌డీఎస్ జ్యూవెలర్స్ నిర్వాహకుడు ఎస్.రియాజ్ పాల్గొన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

చాపాడు: స్థానిక మండల తహసీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు రమాకుమారి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి అన్ని శాఖలకు చెందిన అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉంటారని, ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలియజేశారు.

రోడ్లపై మురుగునీరు వదిలితే చర్యలు


సిబ్బందికి సూచనలిస్తున్న మున్సిపల్ కమిషనర్

బద్వేలు అర్బన్ : ఆయా వార్డుల్లో డ్రైనేజీలు లేని ప్రాంతాల్లో డ్రైనేజీలు ఏర్పాటు చేసేంత వరకు మురుగునీరు రోడ్లపైకి వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్లపై మురుగునీరు వదిలితే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మార్నింగ్ వాక్‌లో భాగంగా మార్తోమానగర్‌లో పర్యటించిన ఆయన ప్రజల సమస్యలపై ఆరా తీశారు. మురుగునీరు రోడ్లపైకి వదలకుండా ఇంటి సమీపంలో తాత్కాలిక మురుగునీటి గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను తక్షణమే శుభ్రపరుచుకుని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ జాగాల యజమానులతో సచివాలయ సిబ్బంది మాట్లాడి శుభ్రం చేయించాలన్నారు. రేషన్‌కార్డు ఉండి ఇంటి పన్ను రూ.500 లోపు ఉంటే రూ.200లకే కుళాయి కనెక్షన్ ఇస్తామని తెలిపారు. ప్రతిఒక్కరు ప్లాన్ అప్రూవల్ పొందిన తర్వాతనే ఇంటి నిర్మాణం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం


వధూవరులతో ఎమ్మెల్యే డాక్టర్ సుధ

అట్లూరు: మండల పరిధిలోని బోడిశెట్టిపల్లి గ్రామంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకులు బుర్రి రామకృష్ణ యాదవ్, పోలుబోయిన నారాయణ కుమారుడి వివాహాలు వైభవంగా జరిగాయి. వివాహ వేడుకల్లో బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభి వృద్ధి సంఘం చైర్మన్ రొండా మాధవరెడ్డి, మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, బి. మఠం మండల జెడ్పీటీసీ రామగోవిందరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాజవోలు సుబ్బారెడ్డి, కామసముద్రం సర్పంచ్ ఆర్వీ సుబ్బారెడ్డి, స్థానిక ఎంపీటీసీ నిర్మల, నాయకులు బ్రహ్మానందరెడ్డి, రాజారెడ్డి, స్యామ్ సుందర్, బుర్రి రాజాయాదవ్, సత్యం, పల్లె సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

జగనన్న నమ్మకాన్ని వమ్ము చేయను


ఎమ్మెల్సీ గోవిందరెడ్డికి స్వీట్ తినిపిస్తున్న రాజీవ్‌బాషా

పోరుమామిళ్ల: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని ఆ పార్టీ ప్రచార విభాగ అధ్యక్షులు మహబూబ్‌బాషా (రాజీవ్‌బాషా) పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పోరుమామిళ్లకు చెందిన మహబూబ్‌బాషా (రాజీవ్‌బాషా)ను పార్టీ ప్రచార విభాగ అధ్యక్షులుగా నియమించారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాజీవ్‌బాషా, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీకి శాలువా, పూలదండ వేసి స్వీట్ తినిపించారు. రాజీవ్‌బాషాకు ఎమ్మెల్సీ గోవిందరెడ్డి శాలువా కప్పి అభినందించారు. పదవికి న్యాయం చేయాలని, బాధ్యతతో వ్యవహరించాలని గోవిందరెడ్డి సూచించారు. వైస్ ఎంపీపీ సీఎం బాషా, కలసపాడు జెడ్పీటీసీ గురివిరెడ్డి, ఎంపీటీసీలు ఇస్సాక్, ముర్తుజ, గురప్ప పార్టీ ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణరెడ్డి, నాయకులు నాయబ్ రసూల్, మస్తాన్, గురయ్య, సాయి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

● చివరిలో కష్టాలు

ఈ ఏడాది వర్షాలు అధికంగా పడటం, పంట చేతికొచ్చే సమయంలో తుపాను రావడంతో భూమిలో తేమ శాతం అధికమైంది. దీంతో పంట నూర్పిళ్ల అనంతరం పొలం నుంచి ధాన్యం బయటికి రావాలంటే అన్నదాతలకు పోరాటం తప్పలేదు. వంద బస్తాలను అవలీలగా లాగే ట్రాక్టర్ కేవలం 8 బస్తాల మేరకు ధాన్యం వేసినా బురదలో బయటికి లాగలేని పరిస్థితి నెలకొంది. ఆకాశంలో మబ్బులు, సన్నని జల్లుల వాన రైతన్నలను మరింత కలవర పెడుతోంది. వర్షం వస్తుందేమోనని వడివడిగా యంత్రాల ద్వారా వరికోత నూర్పిళ్లు సాగిస్తున్నారు. ఇంత కష్టపడి రైతన్నలు ధాన్యాన్ని బయటికి తెస్తే.. ఆ ధాన్యానికి గిట్టుబాటు ధర లభించడం లేదు. ఎకరానికి 40 బస్తాలుపైగా దిగుబడి రావచ్చునని అంచనా వేసిన రైతులకు.. కేవలం 20 నుంచి 30 బస్తాలలోపే దిగుబడి వచ్చింది. దీంతో పెట్టుబడులు మాత్రమే వచ్చాయని వాపోతున్నారు. వర్షాలతో నూర్పిళ్ల ఖర్చులు రెండింతలయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.


-ప్రొద్దుటూరు రూరల్



బురదలో ఇరుక్కుపోయిన ట్రాక్టర్


ధాన్యంపై పట్ట కప్పుతున్న రైతులు


వరి కోత యంత్రం ద్వారా పంట నూర్పిడి చేస్తున్న రైతులు

అట్లాంటాలో జగనన్న జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న నాగార్జునరెడ్డి


బి.మఠంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, నాయకులు

పోరుమామిళ్ల: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు అమెరికాలోని అట్లాంటాలో ఘనంగా నిర్వహించారు. పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర మాజీ సలహాదారు నాగార్జునరెడ్డి ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని తెలిపారు. కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నదేనని కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని తెలిపారు. ఎన్నారైలు కృష్ణ, దినకర్, ఉదయ్, సందీప్‌రెడ్డి, గిరీష్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

బి.మఠంలో..

బ్రహ్మంగారిమఠం : వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు బి.మఠంలో ఘనంగా నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీవీ రావుకు నివాళి

ప్రొద్దుటూరు : స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో ఆదివారం మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పోతుల విఘ్నేశ్వర రావు (పీవీ రావు) 19వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి రాష్ట్ర అధ్యక్షుడు బండ్ల జయరాజ్ పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల ఐక్యత కోసం ఎస్సీలో ఏబీసీడీల వర్గీకరణను అంబేడ్కర్, పీవీ రావు వ్యతిరేకించారని తెలిపారు. మాలమహానాడు జిల్లా కార్యదర్శి ఏసుదాసు, మండల అధ్యక్షుడు పి.దేవదాసు,ఉపాధ్యక్షుడు దానియేల్, పట్టణ అధ్యక్షుడు గోపాల్, కార్యదర్శి అబ్రహాం,దస్తగిరి,రాజన్నపాల్గొన్నారు.